RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి102 పేజీలు 04 శుక్రవారం26సెప్టెంబర్2025



## కొత్త మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణలో మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్కు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కొత్త మద్యం దుకాణాలకు రేపటి నుంచి(శుక్రవారం) దరఖాస్తులను స్వీకరించనున్నారురెండేళ్ల కాలానికి (2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు) అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ.3 లక్షలుగా నిర్ణయించారు. కాగా ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు.

# అంగన్‌వాడీలపై కాంగ్రెస్ కర్కశత్వం




మన సాక్షి గొంతుక డెస్క్ హక్కుల సాధన కోసం చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన అంగన్‌వాడీ టీచర్లపై రేవంత్ సర్కారు కర్కశంగా వ్యవహరించడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు.మహిళలను కోటీశ్వరులను చేస్తామని బీరాలు పలికిన సీఎం రేవంత్‌రెడ్డి అంగన్‌వాడీలపై పోలీసులను ప్రయోగించడం సిగ్గుచేటని గురువారం ఆయన ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్లకు తరలించడం బాధాకరమని పేర్కొన్నారు.'ఇందిరమ్మ రాజ్యంలో మహిళా ఉద్యోగులకు గౌరవం లేదా? అని ప్రశ్నించారు.

## తెలంగాణలోనూ సీఎం బ్రేక్‌ఫాస్ట్

మన సాక్షి గొంతుక డెస్క్ తమిళనాడులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో అమలు చేస్తున్న 'సీఎం బ్రేక్‌ఫాస్ట్'పథకం తన హృదయాన్ని తాకిందని, వచ్చే ఏడాది నుంచి తెలంగాణలో కూడా ఈ పథకాన్ని ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తమిళనాడు ప్రభుత్వ ఆహ్వానం మేరకు చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన 'విద్యలో ముందంజలో తమిళనాడు'కార్యక్రమానికి ఆయన హాజరై ప్రసంగించారు. అన్నాదురై, కరుణానిధి, కామరాజ్ వంటి గొప్ప యోధులు జన్మించిన రాష్ట్రం తమిళనాడు అని కొనియాడారు.కరుణానిధి విజన్‌ను స్టాలిన్, ఉదయనిధి అమలుచేస్తున్నారని అభినందించారు. 'మేం కరుణానిధిని స్ఫూర్తిగా తీసుకున్నాం. మా రాష్ట్రంలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీలకు 42 శాతం.. ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం.. మొత్తంగా 69 శాతం రిజర్వేషన్లు ఇవ్వబోతున్నాం'అని వెల్లడించారు. ఎన్నో శతాబ్దాల నుంచి తమిళ, తెలుగు రాష్ట్రాలు, ప్రజల మధ్య సాంస్కృతిక, చారిత్రకంగా బలమైన సంబంధం ఉందని గుర్తుచేశారు. సామాజిక న్యాయం అమలులో తమిళనాడు, తెలంగాణ మధ్య సారూప్యతలున్నాయని సీఎం అన్నారు.





## బీజేపీని గద్దె దించాలి

మన సాక్షి గొంతుక డెస్క్ హైదరాబాద్హర్యానాలో బీజేపీని గద్దె దించే సమయం ఆసన్నమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తెలిపారు. గురువారం హర్యానాలో నిర్వహించిన మాజీ ఉప ప్రధాని దేవీలాల్ 112వ జయంతి ఉత్సవంలో ఆమె పాల్గొని నివాళు లర్పించారు.రైతుల కోసం దేవీలాల్ ఎంతో చేశారని కొనియాడారు. ప్రస్తుతం దేశంలోనూ, హర్యానాలోనూ రైతు వ్యతిరేక బీజేపీ ప్రభుత్వమున్నదని చెప్పారు. రైతులను ఏళ్లతరబడి జైళ్లలో వేస్తున్నదని విమర్శించారు.



## డీఎస్సీ అంటే సీబీఎన్

మన సాక్షి గొంతుక డెస్క్ దేశానికి అధినేత అయినా సరే.. గురువు వద్ద పాఠాలు నేర్చుకోవాల్సిందేనని హితవు పలికారు. తాను టెన్త్ క్లాస్ వరకూ నామమాత్రంగానే చదివానని, ఫండమెంటల్స్ లో నారాయణ లెసన్స్ చెప్పారని తెలిపారు. ఇక అమెరికా వెళ్లినపుడు ప్రొఫెసర్ రాజిరెడ్డి తనకు విద్యావ్యవస్థ గురించి చెప్పారన్నారు. విద్య గురించి తనకు అవగాహన ఉందని, అందుకే తొలి సంతకం డీఎస్సీ ఫైల్ పైనే పెట్టానన్నారు. సీబీఎన్ అంటే డీఎస్సీ.. డీఎస్సీ అంటే సీబీఎన్ అని కొనియాడారు

# కేటీఆర్ అరెస్ట్ తప్పదు



మన సాక్షి గొంతుక డెస్క్ కల్వకుంట్ల కవితది ఆస్తుల పంచాయతీ.. ఆమెకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉందని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీలో మీడియా చిట్‌చాట్‌లో మాట్లాడుతూ..'తెలంగాణలో ఏడాది కాలంలో ఎంతో పని చేశాం. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం బాగా జరుగుతోంది. సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నాం. జూబ్లీహిల్స్‌లో సామాజికవర్గం కాకుండా గెలుపు లక్ష్యం. నియోజకవర్గంలో సర్వేలు జరుగుతున్నాయి. సర్వేల్లో ఎవరు ముందుంటే వారికే టికెట్ దక్కుతుంది. అక్టోబర్ నాలుగో తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారు. బీసీ రిజర్వేషన్లపై బీజేపీ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్రం ఆమోదం తెలపొచ్చు. గత ప్రభుత్వంలో జరిగిన అవినీతిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది.

మన సాక్షి గొంతుక

శుక్రవారం26సెప్టెంబర్2025

# బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి...

## బీసీ నేత ధనుంజయ నాయుడు విజ్ఞప్తి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 25 హైదరాబాద్ విద్యా ఉద్యోగ ఉపాధి రంగాలలో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని అలాగే పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలో బీసీలకు 50% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.గురువారం నాడు ఆయన హైదరాబాదులోని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యాలయంలో బీసీ ముఖ్యులతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బీసీలకు మినహాయింపు ఇవ్వాలని, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు జడ్జి ల నియామకంలో బీసీలకు జనాభా ప్రాతిపదికగా ప్రాధాన్యత ఇవ్వాలని కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అనేక సందర్భాల్లో కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ అట్టి విషయాన్ని ప్రభుత్వం పెడ చెవిన పెడుతున్నదని అందువల్ల రాష్ట్రానికి చెందిన బిజెపి పార్టీలోని బిసి నేతలు కేంద్ర పై ఒత్తిడి తెచ్చి కేంద్రంలో బీసీలకు ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ సాధించుకునేలా గట్టి ప్రయత్నం చేయాలని ఆయన కోరారు.కేంద్ర ప్రభుత్వం బీసీలకు సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి బడ్జెట్లో 2 లక్షల కోట్లు కేటాయించి బీసీల అభ్యున్నతి కొరకు వాటిని ఖర్చు చేయాలని అలాగే అన్ని రాష్ట్రాల్లో కూడా బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని తద్వారా బీసీ లలో నైపుణ్యం గల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించి వారి జీవన పరిస్థితి మెరుగుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారుబీసీ కులాల వారికి విద్యా మరియు ఉద్యోగ రిజర్వేషన్ల ఉన్న క్రిమిలేయర్ ఎత్తివేయాలని ప్రధానంగా విజ్ఞప్తి చేస్తున్నామని దీనిపై పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు తగు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశం లో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర కోశాధికారి వనం సత్యనారాయణ సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షుడు చిలక రాజు శ్రీను ఉన్నారు.



## ఏ టి సి సెంటర్ ను సందర్శించిన ఎమ్మెల్యే

# ఎం.ఎస్ రాజ్ ఠాగూర్


మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని/ రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ రామగుండం ఏటీసీ.సెంటర్ ను సందర్శించారు. రేపు తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఏటీసీ సెంటర్లను ప్రారంభించనున్న నేపథ్యంలో, రామగుండం ఏటీసీ సెంటర్ ను పరిశీలించారు. సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రామగుండం ప్రాంతానికి ఈ ఏటీసీ. సెంటర్ ఎంతో మేలు చేస్తుందని, భవిష్యత్తులో ఈ సెంటర్ ద్వారా మరిన్ని సదుపాయాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపడతానని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు



# ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 25 హైదరాబాద్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయుడిగా జనసంఘ వ్యవస్థాపకులలో ఒకరిగా భారతీయ జనతా పార్టీ మూల సిద్ధాంతాన్ని ఏకాత్మత మానవతావాదం ప్రవచించిన ప్రపంచానికి తెలిసిన వ్యక్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని అన్నారు సమాజంలో అసమానతలు రూపుమాపడానికి అంత్యోదయ అనే ఆయుధాన్ని ప్రవచించిన నవభారత రూపశిల్పి అని కొనియాడారు.అంత్యోదయ అనగా చిట్ట చివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం ఈ అంత్యోదయ విధానాలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో కేంద్ర ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తుంది.సాధారణ జీవితం గొప్పగా ఆలోచించడం అనేదానికి ప్రత్యక్షంగా జీవించిన మానవతామూర్తి దీన్ దయాల్ ఉపాధ్యాయ అని ఆ మహనీయుని జయంతిని స్మరించుకుంటూ ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం కిసాన్ మోర్చా ని,వర్గ కోకన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి మండల ఉపాధ్యక్షులు పీసాల సాంబయ్య బూత్ అధ్యక్షులు బూర దశరథం కుక్కల కుమారస్వామి బయ్య శ్రీనివాస్ భయ్యా బిక్షపతి గుండెబోయిన రఘుపతి టెంకురాల రామారావు పెరుమాండ్ల కోర్నేలు బరుపట్ల శ్రీశైలం కోగిల కొమరయ్య కుక్కల రమేష్ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణ



మన సాక్షి గొంతుక గోదావరిఖనిసింగరేణి బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న బదిలీ వర్కర్ల క్రమబద్ధీకరణకు యాజమాన్యం చర్యలు చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 1258 మంది బదిలీ వర్కర్లకు జనరల్ అసిస్టెంట్ గా అవకాశం కల్పిస్తూ క్రమబద్ధీకరణ చేపట్టారు. ఈ మేరకు బుధవారం సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ క్రమబద్ధీకరణ అంశానికి సంబంధించి ఉత్తర్వులను జారీ చేశారు. భూగర్భగనులు, ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులు, సర్ఫేస్ లో పనిచేస్తున్న బదిలీ వర్కర్లు 190/240 మస్టర్లు పూర్తి చేసిన వారిని జనరల్ అసిస్టెం ట్గా గుర్తించి కేటగిరి- 1గా క్రమబద్ధీకరించేందుకు వీలుగా సింగరేణి యాజమా న్యం ఉత్తర్వులు విడుదల చేసింది. 2024 డిసెంబర్ 31, అంతకు ముందు తమ సంవత్సరకాలం సర్వీసు చేసిన వారిని భూగర్భగనుల్లో అయితే 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనుల్లో లేదా సర్ఫేస్లో అయితే 240 మస్టర్లు పూర్తి చేసి ఉన్న బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరణకు యాజమాన్యం అంగీకరించిందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి సింగరేణి చైర్మన్ ఉత్తర్వులు జారీ చేశారు.చర్చల తర్వాత నిర్ణయం..సింగరేణి కోల్ బెల్ట్ ఏరియాలోని ఎనిమిది ఏరియాలకు శుభాకాంక్షలుసంబంధించిన బదిలీ వర్కర్లను జనరల్ అసిస్టెంట్గా క్రమబద్ధీకరణ చేపట్టారు. ఈ క్రమబద్ధీకరణ విషయమై సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్, డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రులతో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జరిపిన చర్చల అనంతరం యాజమాన్యం ఈ సానుకూల నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు క్రమబద్ధీకరణ ప్రతిపాదనలు పంపించాల్సిందిగా జనరల్ మేనేజర్ (పర్సనల్), ఐఆ ర్ అండ్ పీఎం బుధవారం అన్ని ఏరియాలకు ఒక సర్క్యులర్ జారీ చేశారు.ఏరియాల వారీగా... రామగుండం- 2 ఏరియాలో 303 మంది బదిలీ వర్కర్లనుజనరల్ అసిస్టెంట్ కేటగిరి- 1గా క్రమబద్ధీకరించనున్నారు. అలాగే భూపాలపల్లి ఏరియాలో 250 మందికి, శ్రీరాంపూర్ ఏరియాలో 241 మందికి, రామగుండం- 3, అడ్రియాల ఏరియాలలో 167 మందికి, రామగుండం-1 లో 156 మందికి, మంద మర్రిలో 64 మందికి, కార్పోరేట్ లో 21 మందికి, కొత్తగూడెం ఏరియాలో 20 మం దికి, మణుగూరు ఏరియాలో 19 మందికి, బెల్లంపల్లి ఏరియాలో 11 మందికి, ఇల్లందు ఏరియాలో ఆరుగురికి జనరల్ అసిస్టెంట్ కేటగిరి-1గా క్రమబద్ధీకరించే ఉత్త ర్వులు జారీ చేయనున్నట్లు తెలిపారు.



## స్వచ్ఛత హీ సేవ 2025లో

# భాగంగా వైద్య శిబిరం

శంషాబాద్, సెప్టెంబర్ 25 (మన సాక్షి గొంతుక)

స్వచ్ఛత హీ సేవ 2025 కార్యక్రమం కింద సఫాయి మిత్ర సురక్షిత్ శివర్ లో భాగంగా శంషాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బంది, ఆర్పీలు, నగర దీపికల కోసం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 200 మంది సిబ్బంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన మందులు వారికి అందజేయబడ్డాయి.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. సుమన్ రావు మాట్లాడుతూ

“పారిశుధ్య సిబ్బందే నగర పరిశుభ్రతకు, అభివృద్ధికి వెన్నెముక. వారే స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిస్తూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్నారు. అందుకే వారి ఆరోగ్యం కూడా మున్సిపాలిటీకి ప్రాధాన్యం. ఈ శిబిరం ద్వారా వారికి వైద్య పరీక్షలు, ఉచిత మందులు అందించడం మాకు సంతోషం కలిగిస్తోంది” అని అన్నారు.

అలాగే డాక్టర్ దివ్య మాట్లాడుతూ

“సమాజంలో పరిశుభ్రత కాపాడే సిబ్బంది ఆరోగ్యం కాపాడటం మనందరి భాధ్యత. నిరంతరం కష్టపడే వారికి నిర్దిష్ట కాల వ్యవధిలో ఆరోగ్య పరీక్షలు చాలా అవసరం. ఈ శిబిరం ద్వారా వారికి ప్రాథమిక వైద్య పరీక్షలు చేయడం, అవసరమైన మందులు అందించడం జరిగింది” అని వివరించారు.కార్యక్రమంలో వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ ఫార్మసిస్ట్ ల దినోత్సవం

మన// సాక్షి// గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రిలోఅంతర్జాతీయ ఫార్మసిస్టుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏసీఎంఓ డాక్టర్



అంబిక, సి ఎం ఓ ఏ ఐ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విష్ణుమూర్తి, నర్సింగ్ సూపర్డెంట్ నిర్మల కుమారి ఆసుపత్రి ఫిట్ సెక్రటరీ వేముల అశోక్ హాజరై ప్రసంగించారు డాక్టర్ కు రోగులకు అనుసంధానకర్తగా పారామెడికల్ సిబ్బందిలో ఫార్మసిస్ట్ కీలకంగా వ్యవహరిస్తూ సరైన మందులను రోగులకు అందించడంలో ముందంజలో ఉన్నారని కొనియాడారు దేశంలో అత్యధిక ఉద్యోగాలు అందిస్తున్న రంగం కూడా ఫార్మా రంగమని పలువురు డాక్టర్లు కొనియాడారు ఈ కార్యక్రమంలో ఫార్మసిస్టులు పద్మలత రత్నమాల వెంకటేశ్వర్లు శ్రీనివాస్ సంతోష్ దార సుశీల తోపాటు ఫార్మసిస్టులు ఆసుపత్రి సిబ్బంది హాజరై శుభాకాంక్షలు తెలిపారు

# పెన్షన్ లు సొంత గ్రామం లోనే ఇవ్వాలి



మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం

నిడమనూరు మండలంలోని ముకుందాపురం గ్రామంలో ఆసరా పెన్షన్లు కొంతమందికి గ్రామంలో కాకుండా పక్క గ్రామ పంచాయతీ తుమ్మడం గ్రామంలో ఇస్తున్నారని, లబ్ధిదారులకు సొంత గ్రామాల్లోనే పెన్షన్ ఇవ్వాలని సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి నూనె వెంకట్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శులు మలికంటి చంద్రశేఖర్, పాలోజు సుదర్శన్ మాట్లాడుతూ గ్రామంలోని కొంతమందికి వృద్ధులకు గ్రామంలో పోస్ట్ ఆఫీస్ ఉన్నప్పటికీ ఇక్కడ ఇవ్వకుండా కొంతమందిని పక్క గ్రామపంచాయతీ తుమ్మడం గ్రామంలో పెన్షన్ ఇవ్వడం వల్ల వృద్ధుడు ఇబ్బందులకు పడుతున్నారని, పెన్షన్ల కోసం సుమారు 5 కిలోమీటర్ల దూరం వెళ్లి రావాలన్నా, అక్కడ సమయానికి చేరుకోలేకపోయినా తిరిగి మరలా మరలా పెన్షన్ కోసం వెళ్లాల్సి వస్తుందని, అక్కడ కూడా రోజంతా లైన్లో నిలబడ లేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.ఆసరా పెన్షన్ లబ్ధిదారులందరికీ గ్రామంలో ఇస్తున్నప్పటికీ కొంతమందికి మాత్రమే పక్క గ్రామపంచాయతీలో ఇవ్వడం సరైంది కాదని అందరికీ ఒకే చోట పెన్షన్ మంజూరు చేయాలని వారు అన్నారు. నెల అంతా ఆసరా పెన్షన్ డబ్బుల కోసం ఎదురు చూస్తే వృద్ధులను ఇబ్బందులకు గురి చేయకుండా సొంత గ్రామంలోని పెన్షన్ ఇచ్చే విధంగా చూడాలని వారు కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యర్రంశెట్టి శ్రీరాములు, రామ్ మల్లయ్య, రాములు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## పోచమ్మ దేవాలయం కి స్వంత ఖర్చు 22 వేల

# రూపాయల తో రేకులు అందజేసిన


మన //సాక్షి// గొంతుక// గోదావరిఖని//అంతర్గాం మండలం ఆకనపల్లి గ్రామం.పోచమ్మ తల్లి ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్న, అమ్మవారి కరుణాకటాక్షంతో గ్రామ ప్రజలంతా సుభిక్షంగా సుఖసంతోషాలతో వర్ధిల్లాలనేదే నా కోరిక- కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె సుధాకర్ గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సంఘ సేవకులు గాదె సుధాకర్ ఆకెనపల్లి గ్రామంలో ఊరిని కాచే పోచమ్మ తల్లి దేవాలయ ఆవరణ ఎలాంటి నీడ లేకపోవడాన్ని గమనించి అమ్మవారి ఆలయ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే గ్రామ ప్రజలకు భక్తులకు ఇబ్బంది కలగవద్దు అనే ఉద్దేశంతో వారికి సౌకర్యవంతంగా ఉండాలనే మంచి సంకల్పంతో 22 వేల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మించి గ్రామ ప్రజలంతా సుభిక్షంగా ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకొని గ్రామ ప్రజల పట్ల ఉన్న సేవా దృక్పథం తో పాటు అమ్మవారి పట్ల భక్తి భావాన్ని చాటుకున్నారు. ఇంత మంచి కార్యక్రమం నిర్వహించిన గాదె సుధాకర్ గారిని గ్రామ ప్రజలతోపాటు ప్రముఖ నాయకులు తదితరులంతా అభినందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ప్రజలు మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సచివాలయం ఎదుట అంగన్వాడీ టీచర్ల ఆందోళన...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 25 హైదరాబాద్ తెలంగాణ సచివాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు గురువారం రోజున ఆందోళనకు దిగారు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు ఎన్ని ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు సేవలోనే అంగన్వాడి టీచర్లు సచివాలయానికి వందలాదిగా చేరుకోవడం అందులోనే వారు తిరిగి రేవంత్ రెడ్డి ప్రభుత్వ విధానాలపై గల మెత్తడం ప్రభుత్వ వర్గాల్లో హార్ట్ టాపిక్ గా మారింది ఈ వ్యతిరేకతతో ప్రభుత్వానికి ఎదురు దెబ్బగా పలువురూ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు చర్యగా పోలీసులు కొంతమంది అంగన్వాడి టీచర్లను అదుపులోకి తీసుకున్న వందల మంది చాక చక్యంగా సచివాలయం చేరుకొని రోడ్డుపై బైఠాయించి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం రంగ ప్రవేశం చేసిన పోలీసులు వారిని అదే ఉచిత బస్సుల్లో పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు.

## భవనం పై నుండి కింద పడి వ్యక్తి మృతి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 25 హైదరాబాద్ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నవజీవన్ నగర్ కు చెందిన పాతరపల్లి నాగరాజు 44 అతిగా మద్యం సేవించి వర్క్ షాప్ భవనంపై అంతస్తుకు పనిపై ఎక్కి దిగుతూ ప్రమాదవశాత్తు జారి కిందపడి చనిపోయాడని బాలానగర్ పోలీసులు తెలిపారు. కింద పడిన నాగరాజుకు తలకు తీవ్ర గాయాలు కావడంతో అతని కుమారుడు వెంటనే స్థానికంగా ఉన్న బిబిఆర్ ఆస్పత్రికి తరలించారని పోలీసులు తెలిపారు. బి బి ఆర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ నాగరాజు గురువారం ఉదయం మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు బాలానగర్ పోలీసులు తెలిపారు



## సెప్టెంబర్ 27న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాల పంపిణీ.

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 25 హైదరాబాద్ నగరంలోని అర్హులైన పేద వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ కార్యక్రమం సెప్టెంబర్ 27న జరుగుతుందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ మీడియాకు తెలిపారు. గురువారం ఎమ్మెల్యే అధ్యక్షతన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలు పంపిణీ కార్యక్రమం పై అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ నగరంలోని నిరుపేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వచ్చేలా చూస్తామని ఈనెల 27న పట్టాల పంపిణీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు పంపిణీ కార్యక్రమం సజావుగా సాఫీగా పారదర్శకంగా జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులతో పాటు ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొన్నారు.

## పండుగల లోపు డీలర్లకు కమీషన్ వచ్చేలా చర్యలు

## :- కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్



మన// సాక్షి// గొంతుక//గోదావరిఖని//రాష్ట్ర రేషన్ డీలర్లకు రాబోయే పండుగల లోగా కమీషన్ వచ్చేట్లు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర హోమ్ సహాయకశాఖామాత్యులు బండి సంజయ్ తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షులు బత్తుల రమేష్ బాబు తో స్పష్టం చేశారు. రానున్న పండుగల నేపథ్యంలో 5 నెలల కేంద్ర కమీషన్ డబ్బులు ఇప్పటివరకు రానందున డీలర్లు పడుతున్న ఆర్థిక ఇబ్బందులను కరీంనగర్ లోని 'శక్తి మా' దేవాలయంలో సంజయ్ కుమార్ రమేష్ బాబు ఈరోజు మరొక్కసారి కలసి సమస్యను వారి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. మినిష్టర్ గారు స్పందిస్తూ వెంటనే కేంద్ర ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ శాఖ పిఎజె. వినోద్ కుమార్ ద్వారా గౌరవ కేంద్ర అమాత్యులు శ్రీ ప్రహ్లాద్ జోషి గారి పర్సనల్ సెక్రటరీ నగేష్, ఐఏఎస్ ....రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ మరియు రాష్ట్ర సివిల్ సప్లయ్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ(కమీషనర్) గారితో ఫోన్ లో మాట్లాడగా సమస్యను పండుగల లోపు పరిష్కరించి డీలర్లకు కమీషన్ డబ్బులు చెల్లిస్తామని అధికారులు ఫోన్ ద్వారా స్పష్టం చేశారు. అనంతరం బత్తుల రమేష్ బాబు - రాష్ట్ర సివిల్ సప్లయ్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అపాయింట్మెంట్ కొరకు వారి పిఎ వేణు ప్రసాద్ ఫోన్ చేయగా అరగంట తర్వాత పిఎ రమేష్ బాబుకు తిరిగి ఫోన్ చేసి మినిష్టర్ గారితో ఫోన్ లో మాట్లాడించడం జరిగింది. పండుగల లోపు కమీషన్ వచ్చేలా చర్యలు తీసున్నట్లు మినిస్టర్ గారు ఫోన్ ద్వారా చెప్పడం జరిగింది. కార్యక్రమం లో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రొడ్డ శ్రీనివాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డిమల్ల హన్మాండ్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతరాజు రమేష్ ,చిలగాని మోహన్ జాయింట్ సెక్రటరీ తోట సమ్మయ్య , కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి గాలి గట్టయ్య, ప్రధాన కార్యదర్శి బి.జ్యోతిరవీందర్, కోశాధికారి బి. ప్రతాపరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.బాపురెడ్డి, సిహెచ్.నరేష్, ఆర్.విజయ్, ఏ. లచ్చన్న, బి.సమత, బి.సరోజన తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే ఐలయ్యకు- కృతజ్ఞతలు తెలిపిన చేనేత కార్మికుడు శ్రీనివాస్

సెప్టెంబర్25మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన చేనేత కార్మికుడు ఎలగందుల శ్రీనివాస్ గత కొద్ది నెలల క్రితం



ప్రమాదానికి గురై తీవ్ర గాయాలయ్యాయి,మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు,చికిత్స అనంతరం వారి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు, నెలలు గడిచిన వారి సీఎం రీలిఫ్ ఫండ్ చెక్కు రాలేదు, విషయాన్ని పద్మశాలి సంఘం అధ్యక్షులు తౌర్ర విష్ణుకు తెలుపగానే, ఆలేరు శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లారు,చేనేత కార్మికునికి న్యాయం చేయాలని కోరారు,వెంటనే స్పందించిన బీర్ల ఐలయ్య అధికారులను ఆదేశించి ప్రాసెస్ ఎక్కడ ఆగిందో చెక్ చేసి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అధికారులను కోరారు,ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న సహకారంతో ఒక చేనేత కార్మిక కుటుంబానికి అండగా నిలిచి న్యాయం చేసిన వారికి ఆత్మకూరు పద్మశాలి సంఘం తరుపున తౌర్ర విష్ణు ధన్యవాదాలు తెలిపారు,మా సమస్యను విని మాకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును ఇప్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఎలగందుల శ్రీనివాస్ దంపతులు అన్నారు,





## అనుమతులు లేవని సీజ్ చేసిన అధికారులు

### రూల్స్ నా వద్ద పనిచేయవు

### బిల్లింగ్ పనులు చేయించి గృహప్రవేశం చేసిన వైనం

సెప్టెంబర్25మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండలంలో అనుమతులు లేవని సీజ్ చేసిన అధికారులు,పనులు మాత్రం ఆపని భవన యజమాని,వివరాల్లోకి వెళితే మండల కేంద్రం లో అంగడి బజారు వెళ్లే మార్గంలో మార్వాడి నగల వ్యాపారి అనే అతను(80)గజాల స్థలం కొనుగోలు చేశాడు,జి ప్లస్ వన్ కి అనుమతులు తీసుకొని అక్రమంగా సెల్లార్ అలాగే మిగతా రెండు పోర్షన్లు కూడా నిర్మాణం చేపట్టాడు, అనుమతులకు మించి అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నాడని అధికారుల దృష్టికి వెళ్లడంతో,సదరు అధికారులు బిల్లింగ్ ని పరిశీలించి,మిగతా కట్టడాలకు ఎలాంటి అనుమతులు లేవని నిర్ధారించి సీజ్ చేసి వెళ్లారు,రూల్స్ నా వద్ద పనిచేయవు,ఇలాంటి సీజింగ్ లకు నేను భయపడతానా...అని బిల్డింగ్ యజమాని నిర్మాణం పూర్తి చేసి రాత్రికి రాత్రి రంగులు వేసిన వైనం,దీని వివరణ కోరుతూ అధికారులను సంప్రదించగా మేము ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు అని వివరణ ఇచ్చారు,అయినా సదరు ఇంటి యజమాని పనులు మాత్రం ఆపడం లేదు,ఇది అధికారుల నిర్లక్ష్య వైఖరికి పలు అనుమానాలకు తావిస్తోంది,?



## ఘనంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం

సెప్టెంబర్25మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూరు మండల కేంద్రంలో చెట్లు నాటి దీన్ దయాలకు పూలమాలయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్,బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య,బిజెపి నాయకులు పరకాల రాంబాబు,వనం నాగయ్య, బీజేవైఎం జిల్లా నాయకులు మజ్జిగ నరేష్,బొజ్జ పవన్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు,



## పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి..

### నివాళులర్పించిన బిజెపి మండల్ అధ్యక్షులు యాదేశ్



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని..పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలోని సేవా పక్వాడ్ మండల కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రంగారెడ్డి జిల్లా సేవా పక్వాడ్ కన్వీనర్ కే అనంతయ్య గౌడ్ మాట్లాడుతూ, ఏకాత్మతా మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలను విరివిగా ప్రచారం చేసిన మహనీయుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలందరూ మొక్కలు నాటి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షులు తెల్గమల్ల యాదిష్,బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ డబిల్ గూడ సర్పంచ్ బుగ్గని శంకర్ బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్ బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు,మాధవ్ గుత్తి రాజు,ప్రకాష్ మంత్రి కర్ణాకర్ బాబు తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు అని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు యాదేశ్ తెలియజేశారు

# కూష్మాండదేవి
## అవతారములో అమ్మవారు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 25 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండల కేంద్రంలోని భక్తాంజనేయ స్వామి దేవాలయంలో విజయదుర్గ సేవాసమితి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి శరన్నవరాత్రి ఉత్సవాలలో నాలుగా వ రోజు గురువారం శ్రీ కూష్మాండదేవి (అన్నపూర్ణ) అవతారములో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.ఉదయం స్థాపిత దేవతల పూజ,మహాపూజ,ఓడిబియ్యము,పచ్చని పుష్పములతో అర్చన. పూలతో అలంకరణ, మంత్రపుష్పం,తీర్థ ప్రసాద వితరణ, నైవేద్యము అలిశంత గుడాలు,పులిహోరామధ్యాహ్నం అన్న ప్రసాదము అమ్మవారికి ఇష్టమైన దద్దోజనం,పులిహోర, సాయంత్రం హారతి మంత్రపుష్పం తీర్థప్రసాదం, సమర్పించారు.పూజలు, అనంతరం అమ్మవారికి మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు కన్నుల పండగ జరిగాయి ఈ సందర్భంగా అన్నధాత దంపతులు, డా? సుంకిసాని రాజసుమన్ రావు, నాగరాణి చైర్మన్ పి.ఎ.సి.ఎస్ గొల్లపెల్లి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మహేశ్వరం ఏఈ చక్రపాణిని సన్మానించిన దత్తు నాయక్

మహేశ్వరం ప్రగతి నగర్ కాలనికి ట్రాన్స్ఫారం మంజూరు చేసినందుకు మహేశ్వరం ఏ ఈ చక్రపానికి ఘనంగా సన్మానించిన కాలనీవాసులు

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ నాయకులు దత్తు నాయక్ మాట్లాడుతూ...కరెంట్ లోవల్టేజ్ సమస్యతో మహేశ్వరం ప్రగతి నగర్ కాలనీ కి ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఏఈ చక్రపాణి కి సన్మానం చేస్తున్న కాలనీవాసులు.మహేశ్వరం మండల కేంద్రం లో ప్రగతి నగర్ కాలనీ లో చాలా కాలంగా కరెంటు లోవోల్టేజ్ తో బోర్ మోటర్లు, ఇంటికి సరిపడా కరెంటు లేకపోవడం వలన అనేక తీవ్రమైన ఇబ్బందికి గురి కావడం జరిగింది. తీవ్రమైన మానసిక ఇబ్బంది పడుతున్న ప్రగతి నగర్ కాలనీవాసుల వారికి ట్రాన్స్ఫారం మంజూరు చేసిన ఏఈ చక్రపాణికి ధన్యవాదములు తెలియజేస్తూ సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా ఈ ట్రాన్స్ఫారం రావడానికి సహకరించిన గ్రామ పెద్దలు మాజీ సర్పంచి కర్రోల ప్రియాంక రాజేష్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బీ దత్తు నాయక్ , సీతారామ సీతారాం నాయక్, రవీందర్ రెడ్డి, సురేష్, శేఖర్ లక్ష్మణ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు

## సహకార సంఘాల బలోపేతానికి
# రైతులు కృషి చేయాలి



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుపాలెం సహకార సంఘము పరిధిలోని రైతులకు సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి రుణాలను ఎర్రుపాలెంలోని కేంద్ర సహకార సంఘ బ్యాంకులో మేనేజర్ దివ్యతో కలసి అందించారు.ఈ సందర్భంగా చైర్మన్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజుపాలెం సహకార సంఘంలోని 26 మంది రైతులకు గాను 16 లక్షల 50 వేల రూపాయలు అందించినట్లుతెలిపారు.సహకార సంఘాల బలోపేతానికి రైతులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెనేజర్ దివ్య,అసిస్టెంట్ మేనేజర్ సుధాకర్,క్యాషివేర్ మౌనిక, జానీ,డైరెక్టర్ బూసుపల్లి వెంకటరెడ్డి,సంఘ సెక్రెటరీ బొగ్గుల శివారెడ్డి,కుంపటి శ్రీనివాసరావు, సంఘ సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి



(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ మరియు తుక్కుగూడ మున్సిపాలిటీ లో శ్రీరాములు మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నూతనంగా నిర్మించినటువంటి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మహేశ్వరం నియోజకవర్గం ప్రజలకు ఇవ్వకుండా పాతబస్తీకి చెందిన ఒక వర్గం వారిని తీసుకువచ్చి వారికి ఇండ్లను కేటాయించడంపై రెండు సంవత్సరాల కిందట భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానికులకే ఇండ్లను కేటాయించాలని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు స్థానిక ప్రజలతో కలిసి నాడు పోరాటం చేసినందుకు శ్రీరాములుతో పాటు బిజెపి నాయకులపై అక్రమ కేసులు పెట్టడం జరిగింది. అందులో భాగంగా ఈరోజు మహేశ్వరం మండల కేంద్రంలోని జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టుకు పేషీ కోసమై జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు బిజెపి నాయకులతో కలిసి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పోరాడినందుకు అక్రమ కేసుల వల్ల నేటికీ కోర్టులు చుట్టూ తిరుగుతున్నామని...భారతీయ జనతా పార్టీ నాయకులకు కేసులు కొత్త కావు అని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూనే ఉంటామని...ఆ పోరాట కారణంగానే ఇటీవల స్థానికులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోర్టు తీర్పు ఇవ్వడం సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. పెండింగ్ లో ఉన్నటువంటి బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మల్లాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హయాంలో శంకుస్థాపన చేశారని నేటికీ ఆ పనులు పూర్తి కాలేదని తెలియజేశారు. సీనియర్ అడ్వకేట్ అశోక్ , బిజెపి నాయకులు మాధవ్, యాదయ్య గౌడ్, మండల్ ఈశ్వర్, మాజీ బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, మాదారం రమేష్ గౌడ్, రామకృష్ణ, యాదయ్య, మంత్రి కరుణాకర్, ప్రభాకర్ రెడ్డి, ముయ్యడా శివకుమార్ పేషీకి హాజరు కావడం జరిగింది.

# దసరాకు ఊరు వెళ్తున్నారాజరాభద్రం



సెప్టెంబర్25మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండల ప్రాంత పరిసరాల ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి..సద్దుల బతుకమ్మకు అలాగే దసరాకు ఊరు వెళ్లే వారిని ఉద్దేశించి స్థానిక సీఐ జే హనుమంతు మాట్లాడుతూ ఎక్కువ రోజులు ఊరు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలి, ఇంటి తాళాలు పూల కుండీలలో,డోరు కర్టన్స్ లో, షూ మార్ట్ లో పెట్టొద్దు, విలువైన వస్తువులు ఏమైనా ఉంటే మీవెంటే తీసుకువెళ్లండి,వాహనాలను మీ ఇంటి ఆవరణలో పార్క్ చేయండి,వాహనాల డిక్కీలలో విలువైన వస్తువులు పెట్టకండి, పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చ మనీ చెప్పండి, ఇంటి డోర్ కు సెంట్రల్ లాకింగ్ సిస్టం ఏర్పాటు చేసుకోండి,సీసీ కెమెరాలను ఆన్లైన్ ద్వారా తరచూ పరిశీలించండి, ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వండి,

# ఫార్మాసిస్టుల సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలి




మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాలజిల్లాప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న జరుపుకునే వరల్డ్ ఫార్మాసిస్ట్స్ డే సందర్భంగా, తెలంగాణలోని ఫార్మాసీ వృత్తిపరులను గౌరవిస్తూ, ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఔషధాలు అందించడంలో ఫార్మాసిస్టుల కీలక పాత్రను గుర్తించడం అత్యవసరమని తెలంగాణ మెడికల్ ప్రైవేట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తీగల శ్రీనివాస్ రావు తెలిపారు.ఫార్మాసిస్టులు కేవలం మందులు అందించడమే కాదు, రోగులకు సలహా, సరైన మోతాదు, మందుల పరస్పర ప్రభావాల పర్యవేక్షణ, నకిలీ మందుల నిరోధం వంటి బాధ్యతలు కూడా వహిస్తారు.ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఫార్మాసిస్టుల పని పరిస్థితులు, వేతనాలు, భద్రతపై ముఖ్య దృష్టి పెట్టాలి.ప్రజల్లో ఫార్మాసిస్టుల పాత్రపై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరం.ఈ సందర్భంగాతీగల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం ఫార్మసిస్టుల కృషిపై ఆధారపడి ఉంది వారి సేవలు గౌరవించబడాలి వృత్తి మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం మరియు పరిశ్రమల సహకారం ప్రజల ఆరోగ్యం ఫార్మాసిస్టుల కృషిపై ఆధారపడి ఉంది. వారి సేవలు గౌరవించబడాలి. వృత్తి ప్రభుత్వం మరింత అభివృద్ధి చెందేలా ప్రభుత్వం మరియు పరిశ్రమల సహకారం ఉండాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు ఈ దినోత్సవం సందర్భంగా ప్రతి ఫార్మాసిస్టుకు అభినందనలు తెలిపారు.



# "గుడి కో జమ్మిచెట్టు" కార్యక్రమంలో పాల్గొన్న సబితా ఇంద్రారెడ్డి

(మనసాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో... రావిరాల,జనాయగూడ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సొసైటీ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా "గుడికో జమ్మిచెట్టు" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గుడి ఆవరణలో జమ్మి చెట్టు మొక్కను నాటిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి..ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- మాజీ ఎంపీ సంతోష్ ప్రారంభించిన గుడికో జమ్మి చెట్టు ఇది ఒక మంచి కార్యక్రమం అని, దసరా రోజు పూజ చేసి జమ్మి ఆకులు పెద్దలకు ఇచ్చి వారి ఆశీర్వాదం తీసుకోవడం మన ఆచారమని, ఈ సాంప్రదాయాన్ని మనం ముందు తరాలకు అందించడంలో భాగమే గుడికో జమ్మి చెట్టు నాటడం అన్నారు, ఈ కార్యక్రమం ప్రారంభించిన మాజీ ఎంపీ సంతోష్ కి కృతజ్ఞతలు తెలిపారు..కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన
# నిందితుడికి జైలు శిక్ష.....



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 25 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిది(గంగాధర మధుసూదన్)మహిళలను తరచూ వెంబడిస్తూ, లైంగిక కోరికలు తీర్చమని శారీరకంగా, మానసికంగా వేధిస్తూ, ఫోన్ కాల్స్ ద్వారా అసభ్యంగా మాట్లాడి, బెదిరింపులకు పాల్పడి ఆత్మహత్య చేసుకునేందుకు కారణమైన నిందితుడికి మొహమ్మద్ రహీం తండ్రి ఇస్మాయిల్, వయసు 38 సంవత్సరాలు, జొగాపూర్ గ్రామం (రాజన్న సిరిసిల్ల జిల్లా), కి చెందిన వ్యక్తి పై నమోదు అయిన రెండు వేరు వేరు కేసు లలో నిందితుడికి జైలు శిక్ష విదిస్తూ న్యాయమూర్తి శ్రీ.డి.నాగేశ్వర్ రావు,సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి ,మెట్ పల్లి కీలక తీర్పులు వెలువరించారు.మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన బాదిత మహిళను నిందితుడు మొహమ్మద్ రహీం తరచు వెంబడిస్తూ తన లైంగిక కోరికలు తీర్చమని శారిరకముగా మరియు మానసికముగా వేదిస్తూ, అలాగే తరచు అట్టి మహిళకు, ఫోన్ కాల్స్ చేస్తూ కూడా, అసభ్యకరంగా మాట్లాడడం మరియు బెదిరించడ%శీ% జరిగినది. ఇట్టి వేదింపుల గురించి బాదిత మహిళా 01 -02 -2018 వ రోజున మెట్ పల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్.ఐ శంకర్ రావు, నిందితుడిపై కేసు నమోదు చేసి కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా నిందితుడు మొహమ్మద్. రహీం కు 2 సంవత్సరముల జైలు శిక్ష మరియు రూ.లు. 2,000/- జరిమానా ను విదిస్తూ ఈ రోజు తీర్పు ను వెల్లడించడ%శీ% జరిగినది.విచారణ అనంతరం, సాక్ష్యాలు, వాంగ్మూలాలు సమీక్షించిన న్యాయమూర్తి శ్రీ. డి. నాగేశ్వర్ రావు, సీనియర్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి, మెట్ పల్లి నిందితుడు మొహమ్మద్ రహీం కు 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్బంగా ఎస్పి మాట్లాడుతూ.సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి ఖచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటంలో కృషి చేసిన అధికారులను %ఢ% సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్
# చెక్కుల పంపిణీ



సెప్టెంబర్25మన సాక్షి గొంతుకయాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య వారి కార్యాలయంలో మండల కేంద్రానికి చెందిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,బీసీ సెల్ మండల అధ్యక్షులు కట్టేకోల హనుమంతు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి మోహన్ రెడ్డి,ఎద్దు వెంకన్న,పరకాల అంజయ్య,దొంతరబోయిన భాస్కర్,పాశం అనంత రెడ్డి,తొండల అనిల్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ జయంతి




మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్భారతీయ జనతా పార్టీ మధిర టౌన్ అధ్యక్షుడు శివరాజు సుమంత్ అధ్యక్షతన,190 బూత్ రామ్ శెట్టి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ అంత్యోదయ ఏకాత్మ మానవ వాదమును ప్రవచించిన ఋషి, భారతీయ జనసంఘ్ ను ఆదర్శవంతమైన రాజకీయ పార్టీగా రూపొందించిన,సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త,రాజకీయ నాయకులు,భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు నాయకులు,నమ్మిన సిద్ధాంతం కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన ఆధునిక దధీచి మహర్షి పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అని కొనియాడారు జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించడం జరిగింది.కార్యక్రమం తదనంతరం వార్డులో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు,జిల్లా కార్యవర్గ సభ్యులు కుంచం కృష్ణారావు,టౌన్ ప్రధాన కార్యదర్శి బియ్యవరపు రామకృష్ణ, ఉపాధ్యక్షుడు మాదిరాజ్ సాయిరాం,మైనారిటీ మోర్చా గౌసుద్దీన్,పింజారి కాజా మియా, ఆంజనేయులు,దార్ల ప్రభుదాస్, కొల్ల రఘురాం,మారబోయిన సందీప్,గంతాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలు ప్రారంభించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం కొప్పోలు గ్రామపంచాయతీలో గ్రామస్తుల సహకారంతో ఏర్పాటు చేసిన 13 సీసీ కెమెరాలను గురువారం నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉంటాయని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామస్తులు సహకరించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ ఏఎస్పీ మౌనిక,కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్,గుర్రంపోడు ఎస్సై మధు, పంచాయతీ కార్యదర్శి సతీష్,మాజీ సర్పంచ్ తిరుగుడు జ్యోతి లింగారెడ్డి,బొమ్ము శ్రీనివాస్,కొత్త నాగరాజు,తేలుకుంట్ల రవి,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# సీతయ్య మరణం పార్టీకి తీరని లోటు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వంకాయలపాటి చిన్న సీతయ్య అనారోగ్యంతో మరణించారు వారి భౌతిక కాయానికి తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంటు మాజీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాదం పార్టీ జెండా కప్పి వారికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసినారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.సీతయ్యకు నివాళులర్పించిన వారిలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు నన్నక రామారావు సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు మరియు వంకాయలపాటి లచ్చయ్య వంకాయలపాటి సత్యనారాయణ, పువ్వాళ్ళ రాంబాబు గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పసుపులేటి శ్రీనివాసరావు, మండేపూడి మదన్,ధర్మపురి వీర కోటి,తాళ్లూరి రాము తదితరులు నివాళులర్పించారు.

# కనీస వసతులు కరువైన గుర్రంపోడు పెట్రోల్ బంక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్లగొండ జిల్లా గుర్రంపోడు

మండల కేంద్రంలోని దేవరకొండ రోడ్ లో ఉన్న భారత్ పెట్రోల్ బంక్ లో కనీస వసతులు కరువయ్యాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండవలసిన మౌలిక వసతులు పెట్రోలు బంకులో లేక వినియోగదారులు ఇబ్బంది పడుతున్నారు. భారత్ పెట్రోల్ బంక్ లో త్రాగునీటి సదుపాయం లేదు తాగునీటి సదుపాయం కోసం ఏర్పాటుచేసిన చిన్నపాటి ఫ్రిడ్జ్ కూడా పనిచేయడం లేదు. పురుషులకు మహిళలకు ప్రత్యేకంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయవలసి ఉండగా ఒకే గదిలో రెండిటిని చూపిస్తున్నారు అవి కూడా సరిగా లేవు. వాహనదారులకు గాలి మిషన్ ఉన్న అది పనిచేయడం లేదు. మరియు పెట్రోల్ బంక్ లో కచ్చితంగా ఉండవలసిన ఫైర్ సేఫ్టీ కూడా లేకుండా నిబంధనలను గాలికి వదిలేసిన యాజమాన్యం తక్షణమే అధికార యంత్రాంగం స్పందించి గుర్రంపోడు మండల కేంద్రంలోని భారత్ పెట్రోలు బంకులో కనీస వసతులు ఉండేవిధంగా చూడాలని వినియోగదారులు కోరుతున్నారు.



## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన టిపిసిసి జాయింట్ కన్వీనర్ జంగిటి నరేష్.

మన సాక్షి గొంతుక ప్రతినిధిబచ్చన్నపేట మండలం .జనగామ జిల్లా బచ్చన్నపేట హైదరాబాదులోని డిఎస్ఎస్ భవన్ ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరీ ప్రితం ని మర్యాదపూర్వకంగా కలిసిన టిపిసిసి జాయింట్ కన్వీనర్ నరేష్ కుమార్ అనంతరం రాబోవు రోజుల్లో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎస్సీ ప్రజల పేదరిక నిర్మూలనాలకు స్వయం సహాయక సేవల గురించి మాట్లాడారు బచ్చన్నపేట మండలంలో వెనుకబడిన ఎస్సీలకు ఎస్సీ కార్పొరేషన్ లోన్ల ద్వారా ఉపాధి అవకాశాలు అందుతాయని కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం హామీ హామీ ఇచ్చారు.



# దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 25మహమ్మదాబాద్ ప్రతినిధి:మహబూబ్ నగర్ జిల్లా, మహమ్మదాబాద్ మండల కేంద్రంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు మూస నరసింహ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు జాతీయవాదం, ఏకాత్మత భావంతో దేశ అభివృద్ధికి తోడ్పడాలని, దేశ విచ్ఛిన్నకారుల ఆలోచనలను ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కౌన్సిలర్ మాదాసి కురువ కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహానుభావుడని, ఆయన జీవితం యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పవన్‌కుమార్, కిసాన్ మోర్చా నాయకుడు పోతుల బసప్ప, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, బూత్ అధ్యక్షులు ప్రశాంత్‌కుమార్, చందు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు: గుర్రంపోడు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో అంత్యోదయ ఏకాత్మ మానవవాద సిద్ధాంత రూపకర్త, సంఘ సంస్కర్త, అర్థశాస్త్రవేత్త, రాజకీయ నాయకులు, భారతీయ జనతా పార్టీకి పటిష్ట పునాదులు వేసిన సమర్థులు, నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహానుభావుడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ జయంతి సందర్భంగా గుర్రంపోడు మండలంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. కార్యక్రమంలో వారికి ఘన నివాళులు అర్పించి అమ్మ పేరుతో మొక్కలు నాటిన బిజెపి మండల అధ్యక్షుడు మామిడి వినోద్ కుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేసిన కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్ రెడ్డి జిల్లా కిషన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుండాల నవీన్ రెడ్డి మరియు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జినుకల వెంకటేష్ మండల బిజెపి ఉపాధ్యక్షుడు గోగుల రవి బీజేవైఎం అధ్యక్షుడు తూటుపల్లి రామకృష్ణ ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు వెంకటాపురం శ్రీను మండల సీనియర్ నాయకులు తేలుకుంట్ల రవి భూత్ అధ్యక్షుల బైరవైన గణేష్ సింగం నరేష్, గుర్రం రవి వాకిటి శివ, బొడ్డుపల్లి కొండల్, శంకర్, సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు




# బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...



మన సాక్షి గొంతుక/ తొర్రూర్ సెప్టెంబర్ 25.తొర్రూర్ డివిజన్ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ మహిళా నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ సాంప్రదాయ బతుకమ్మ గీతాలు పాడుతూ, పూలతో అల్లిన బతుకమ్మలను నర్తనంతో అలంకరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మహిళా నాయకులు మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ తెలుగు తల్లికి ప్రతీక అని, సాంప్రదాయాలకు ప్రతిబింబమని పేర్కొన్నారు. మహిళల ఐక్యతకు ప్రతీకగా నిలిచే ఈ వేడుకలను ప్రతి సంవత్సరం మరింత ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మాజీ ఏఎంసి చైర్మన్ పసుమర్తి శాంత సీతారాములు, మాజీ కౌన్సిలర్ కర్నె నాగజ్యోతి నాగరాజు, మాడుగుల పూలమ్మ, కల్లూరి కళావతి, కనకపుడి సుచరిత, కొంౙ్ర సమ్మక్క, మమత, నీలమ్మ, శ్రీలం అండమ్మ, కేశవ ,సమ్మక్క శ్రీలత,కౌసల్య, నిర్మల, తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల సమస్యలు పరిష్కరించండి..




( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 25:)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని రావిరాల గ్రామంలో.... ఉన్నటువంటి సమస్యలపై రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు మాట్లాడుతూ.. పెద్ద చెరువు లో గుర్రపు టేకు ఆకు చాలా పెద్ద ఎత్తున ఉండడంతో.. రాత్రి వేళల్లో మూడు గంటల సమయంలో మత్స్యకారులు వేటకు వెళ్లే సమయంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేస్తూ.. వెంటనే రావిరాల పెద్ద చెరువులో గుర్రపు టేకు ఆకు చాలా పెద్ద ఎత్తున ఉన్నందున వెంటనే వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని తుక్కుగూడ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాన్ని అందజేసిన రాష్ట్ర మత్స్యకారుల సెక్రటరీ పాశం నరసింహారావు

## డీఎస్పీ ఉద్యోగం సాధించిన జిల్లా యువకుడు ముడుసు శ్రీకాంత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:గుర్రంపోడు మండలం జిన్నాయి చింత గ్రామానికి చెందిన ముడుసు శ్రీకాంత్ తాజాగా విడుదలైన గ్రూప్ -1 ఫలితాలలో డిఎస్పి ఉద్యోగం సాధించాడు. ఇంతకుముందు గ్రామపంచాయతీ కార్యదర్శిగా కేశనేంపల్లి తండకు విధులు నిర్వహిస్తునే చదవాలనే తపనతో ఒక గొప్ప ఉద్యోగం పొందాలని పట్టుదలతో కష్టపడి ఈ విజయాన్ని అందుకున్నాడు. తను చదువుకునే వయసులో కుటుంబ పెద్దదిక్కు అయినటువంటి నాన్న అమ్మ తాత ఒకరి తరువాత ఒకరు చనిపోయిన కూడా ఎక్కడ కుంగిపోకుండా తాను ఎలాగైనా విజయం సాధించాలని పట్టుదలతో పట్టువీడని విక్రమార్కుడిలా కష్టపడి గ్రూప్ -1 ఫలితాలలో విజయం సాధించాడు. అతను సాధించిన విజయానికి గ్రామ పెద్దలు మరియు తనతో పాటు చదువుకున్న మిత్రులందరూ పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేశారు.



## యాదాద్రిశుని గిరిప్రదక్షిణలో పాల్గొన్న తన్నీరు హరీష్ రావు



సెప్టెంబర్25మన సాక్షి గొంతుకతెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మ నక్షత్రం స్వాతి సందర్భంగా,స్వామి వారి గిరిప్రదక్షణలో పాల్గొన్న మాజీ మంత్రి,శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు,కొండపైకి చేరుకొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు,కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి,మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ ఛైర్మన్,గొంగిడి మహేందర్ రెడ్డి,భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేష్,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్,మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు,



## ఘనంగా దిన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం:రంగారెడ్డి జిల్లా యాచారం మండల కేంద్రములో దిన్ దయాల్ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లో బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి, ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్పల్లి అంజయ్య హాజరై మాట్లాడుతూ ఆ మహాత్ముని ఆలోచనలు అతను ఆవలంభించిన సిద్ధాంతాల వల్లనే భారతీయ జనతా పార్టీ ఈ స్థాయిలో ఉందని, నరేంద్ర మోడీ కూడా అతను చెప్పిన సిద్ధాంతాలు ఆవలంబిస్తూ, ముందుకు వెళ్తున్నారని అన్నారు. తదనంతరం జయంతి సందర్భంగా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో లోబిజెపి సీనియర్ నాయకులు విశ్రాంత ఉపాధ్యాయులు విష్ణు మూర్తి పంతులు,జిల్లా కార్యదర్శి రాజు, సేవ పక్వాడ జిల్లా కో కన్వీనర్ మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి మాజీ అధ్యక్షులు తాంద్ర రవీందర్, మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,దేవరకొండ ఈశ్వర్, సంతోష్ గుప్త, మాజీ ఉపసర్పంచ్ పల్లపు నరేష్, పత్తి రాజు, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కాలే శ్రీశైలం, కుంటి మల్లేష్, గంగల శ్రీశైలం,డెరంగుల యోగిశ్వర్, బొడ్డు శేఖర్, వరికుప్పల వెంకటేష్, యాచారం జంగయ్య తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బిక్షమయ్య గౌడ్

సెప్టెంబర్25మన సాక్షి గొంతుకఆత్మకూర్(ఎం)మండలంపారుపల్లి గ్రామంలో బస్టాండ్ ఆవరణలో అంబేద్కర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా,దుర్గామాతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసీ మందడి రామకృష్ణారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి బూడిద రాములు,లగ్గాని రంగయ్య, బిజ్జాల సోమరాజు,దుంపల కిషన్ రెడ్డి,లగ్గాని లక్ష్మీనారాయణ,చవ్వ చంద్రయ్య,పోతుగంటి అంజయ్య,శ్రీను పోలేపాక, ఆంజనేయులు,దుర్గామాత కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

## పేద విద్యార్థిని ఎంబీబీఎస్ ప్రవేశం - ఆర్థిక సహాయం




మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 25 గండీడ్, ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లా ,హన్వాడ మండలం టంకర గ్రామానికి చెందిన కామారం గంగమ్మ, రాములు దంపతుల కూతురైన నవనీత నేషనల్ ఎలిజిబిలిటీ అండ్ ఎంట్రన్స్ టెస్ట్ (%చీజుజు%)లో విజయం సాధించి, మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, సౌకర్యాల లేమి ఉన్నప్పటికీ, ఆమె కృషి, పట్టుదలతో సాధించిన విజయం స్థానికంగా ఆదర్శంగా నిలిచింది.నవనీత కుటుంబం తీవ్ర పేదరికంలో రోజువారీ కూలీ పనులతో జీవనం సాగిస్తోంది. సొంత ఇల్లు లేక గుడిసెలో నివాసం ఉంటున్నారు. ఇటువంటి పరిస్థితుల్లోనూ వైద్య విద్యలో అడుగుపెట్టిన నవనీతకు ఆర్థిక సహాయం అందించేందుకు గండీడ్ మండల కేంద్రంలో వివిధ సంఘాలు, నాయకులు ముందుకొచ్చారు.ఈ సందర్భంగా నవనీతను సన్మానించి రూ.31,000 ఆర్థిక సహాయం అందజేశారు. "వైద్య విద్య పూర్తి చేసిన తర్వాత పేద ప్రజలకు వైద్య సేవలు అందించడమే నా లక్ష్యం" అని నవనీత తెలిపింది.ఆమె పోరాటం, ప్రతిభను ఆదర్శంగా తీసుకొని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థానాలు సాధించాలనినాయకులుపిలుపునిచ్చారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, ఉమ్మడి గండీడ్ మండల మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మండల పిఎసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, గండీడ్ మండల ఎంఈఓ రుద్రారం జనార్ధన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కష్లాపూర్ ఆశన్న, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, గండీడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు గుముడాల చెన్నయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కామి వెంకటరాములు, అంబేద్కర్ సంఘం నాయకులు హస్నాబాద్ వెంకటయ్య, జె.వివేకానంద్, గౌరగల్ల కృష్ణ మౌర్య, లెక్చరర్ ర్యాకం కేశవులు, మరికల్ వెంకట్రాములు, చాకలి శ్రీనివాస్, మైసగల్ల రాము రావణ్ ధర్మ, టీచర్లు గోపాల్, జనార్ధన్, శంకర్, కేశవులు, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రా పద్ధతిన రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాల కేటాయింపు

మన సాక్షి గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో డ్రా పద్ధతిన ఎస్.సి., ఎస్.టి., గౌడ కులస్తులకు రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఆబ్కారీ- మద్య నిషేధ, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖల అధికారులతో కలిసి మద్యం షాపుల రిజర్వేషన్ సంబంధిత డ్రా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 73 ఏ4 మద్యం దుకాణాలలో రిజర్వేషన్ ప్రకారం మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతమైన మందమర్రి మున్సిపల్ ప్రాంతంలోని 6 మద్యం దుకాణాలను డ్రా పద్ధతిన కాకుండా షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులకు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎస్.సి. లకు 11, 22, 26, 36, 42, 45, 61, 64, 65, 67 నంబర్లు గల దుకాణాలు, గౌడ కులస్తులకు 9, 13, 29, 31, 37, 59 నంబర్లు గల దుకాణాలను రిజర్వేషన్ ప్రకారం డ్రా పద్ధతిన కేటాయించడం జరిగిందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదర్శలో ఘనంగా బతుకమ్మ వేడుకలు





మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు,ఉపాధ్యాయనీలు బతుకమ్మలను ప్రత్యేకంగా అలంకరించారు.బతుకమ్మ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మ ఆట, పాటలతో ఆలరించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్, ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యుత్ షాక్ తో రైతు వీరయ్యమృతి...



మన సాక్షి గొంతుక /తొర్రూరు సెప్టెంబర్ 25.తోరూర్ మండలం హరిపిరాల గ్రామానికి చెందిన రైతు తల్లారి వీరయ్య గురువారం ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందారు, స్థానికుల కథనం ప్రకారం తనకు ఉన్న వ్యవసాయ భూమిలో పశు వుల కోసం వ్యవసాయ బావి వద్ద గడ్డి కోస్తుండగా విద్యుత్ వైర్లను గమనించకుండా కొడవలితో గడ్డి కోస్తున్న క్రమంలో వైర్లు ప్రమాదవశాత్తు తగిలి వీరయ్య అక్కడికక్కడే మృతి చెందారు. మృతుడికి భార్య లక్ష్మి తో పాటు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. నిరుపేద రైతు తలారి వీరయ్యను ప్రభుత్వము ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రైతు శ్రేయస్సు కోసం
# తాటిపత్రులు, స్ప్రే పంపుల పంపిణీ




మన సాక్షి గొంతుక న్యూస్ సెప్టెంబర్ 25 గండీడ్, ప్రతినిధి: వ్యవసాయం మరింత సులభతరం కావాలని, రైతులపై ఖర్చు భారం తగ్గాలని లక్ష్యంగా గండీడ్ మండలం కస్లాపూర్ గ్రామంలో రైతులకు తాటిపత్రులు, పెస్టిసైడ్ మందులు పిచికారీ చేసే స్ప్రే పంపులను గురువారం పంపిణీ చేశారు. ఈ పంపుల వల్ల రైతులు పంటలపై పురుగుమందులు సమయానికి చల్లగలుగుతారు. దాంతో పంట నష్టాలు తగ్గి దిగుబడులు పెరుగుతాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే తమ పార్టీ లక్ష్యం అని, ప్రతి రైతు ఆధునిక పద్ధతులతో వ్యవసాయం చేసేందుకు సహకరిస్తామన్నారు. గ్రామంలో వ్యవసాయ వనరుల మెరుగుదలతో పాటు రైతు కుటుంబాల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఏం. ఆశన్న, గ్రామ అధ్యక్షులు కయ్యా అనంతయ్య, వెంకటయ్య గౌడ్, సత్తయ్య గౌడ్, చెన్నకేశవులు గౌడ్, జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. గ్రామ రైతులు ఇలాంటి సహాయాలు కొనసాగితే పంటలు రక్షించుకోవడం సులభమవుతుందని ఆనందం వ్యక్తం చేశారు.

# స్వచ్ఛత హి సేవ పక్షోత్సవ కార్యక్రమాలు



మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్: మండలంలోని శామీర్ పేట గ్రామంలో స్వచ్ఛత హి సేవ పక్షోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ప్రతిజ్ఞ, ర్యాలీ, స్వచ్ఛ రంగోలి, స్వచ్ఛ బతుకమ్మ, ఎక్ దిన్ ఏక్ గంట" ఏక్ సాథ్, శ్రమదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా కలెక్టర్ జనగామ పింకేష్ కుమార్, గౌరవ జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జిల్లా పంచాయతీ అధికారి జనగామ స్వరూప, కరుణాకర్, ఎంపిడిఓ అండ్ ఎంపీఓ సంపత్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ స్థాయి అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్నీ ఉద్దేశించి గౌరవ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛత పాటిస్తే ఆరోగ్యం బాగుంటుందని, ప్రతి ఒక్కరూ పాటించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందిని సత్కరించారు. గ్రామ పంచాయతీ మరియు గ్రామ మహిళా సంఘాల నాయకులు ఆధ్వర్యంలో కలెక్టర్ కి శాల్వ, బొకే లతో సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వప్న, జనగామ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజు, ఏఎంసీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చడగొండ కృష్ణ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు తోట సిద్దులు, కడ కంచి వీరమల్లు, తాండ్ర రాములు, బత్తుల లక్ష్మీనారాయణ, గద్ద లక్మణ్, కంసాని భాస్కర్ రెడ్డి, సాదం మధు, సాదం జంపన్న, పత్తి నరేందర్, తాండ్ర ప్రవీణ్, బషీర్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, అబ్జల్ బీ, వహీదా, అంగడి వాడి టీచర్లు, మహిళా కాంగ్రెస్ నేతలు లక్ష్మీ, కౌసల్య, స్వరూప, స్వప్న, స్వర్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు గౌడ్, పాషా, రాజు, అరవింద్ గౌడ్, శ్రీను, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.






# బతుకమ్మ వాల్ పోస్టర్
# ఆవిష్కరించిన ఎమ్మెల్యే పల్లా

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్: ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో బతుకమ్మ వాల్ పోస్టర్ విష్కరణ చేయటం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ-దసరా శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒగ్గ శ్రీశైలం, తాండ్ర ఆంజనేయులు, ఎర్రోళ్ల యాదగిరి, తాండ్ర సాగర్, బంగారి గళ్ల కిరణ్ కుమార్, గోనేపల్లి మహేష్, కొలిపాక శ్రీనివాస్, రవి, నరేష్, హరి, శీను, వినోద్, మహిపాల్ పాల్గొన్నారు.



# గడ్డ మల్లయ్య గూడ లో
# స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాలు

మన సాక్షి గొంతుక ప్రతినిధి యాచారం: రంగారెడ్డి జిల్లా యాచారం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో గురువారం స్వచ్ఛత హి సేవ 2025 కార్యక్రమం ఎంపీడీవో రాధా రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వచ్ఛత పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని, ప్రతి ఒక్కరు పాటించాలని, పరిసరాలు కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తదనంతరం స్వచ్ఛత ప్రతిజ్ఞ, ర్యాలీ, శ్రమదానం, హార్టికల్చర్ ప్లాంటేషన్, మానవహారం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీలత , ఎంపీడీవో రాధా రాణి, ఎం జి ఎన్ ఆర్ ఈజీఎస్ స్టాఫ్ మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.



# పి ఈ టి ఏ టి ఎస్ రాష్ట్ర కార్య
# నిర్వహాక అధ్యక్షులుగా ఎస్ నాగరాజు

చేగుంట మన సాక్షి గొంతుక ప్రతినిధి స్టాలిన్ నర్సింలు సెప్టెంబర్ 25 చేగుంట మండలం వడియారం గ్రామం జెడ్పిహెచ్ఎస్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్ నాగరాజు వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్రం(పిఈ టి ఎ టి స్) రాష్ట్ర కార్య వర్గములో మెదక్ జిల్లా నుండి ఎస్. నాగరాజు రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షులు గా చోటు లభించింది. తేదీ 25-09-2025 న రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఎన్నికలలో ఎస్ నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్ నాగరాజు 2013 నుండి 2016 వరకు ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు గా 2016 నుండి ప్రస్తుత మెదక్ జిల్లా అధ్యక్షులుగా కూడా 12 సంవత్సరాలు గా కొనసాగుతుండడం విశేషం. ఈ రాష్ట్ర ఎన్నికలు శ్రీ ఆదినారాయణ గౌరవ శాసనసభ్యులు అశ్వరావుపేట, శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి మలక్పేట శాసనసభ్యులు, శ్రీ శివసేన రెడ్డి తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ సమక్షంలో జరిగాయి. ఎస్ నాగరాజు ఎంపిక పట్ల మెదక్ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు



## గ్రూప్ 1 ఫలితాల్లో ఎఫ్.సి.ఐ గేట్
# యువకుని ప్రతిభ

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని//
తాజాగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్ 1ఫలితాల్లో ఎఫ్.సి.ఐ గేట్ లక్ష్మి పురం 14వ డివిజన్ కి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు శ్యామల శంకరయ్య, శ్యామల అనసూయ దంపతుల రెండో కుమారుడు శ్యామల సతీష్ కుమార్ అనే యువకుడు అర్హత సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగమే లక్ష్యం గా ఎంతో కష్టపడి చదివి తాజా గా టీఎస్ పిఎస్సి ప్రకటించిన ఫలితాల్లో అర్హత సాధించడం పట్ల లక్ష్మిపురం ప్రాంత వాసులు, బంధువులు, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.